మార్క్‌ట్వేన్ 1910 లో మరణించాడు. అతడు యూరప్‌లో పర్యటిస్తుండగా పొరపాటున అతని మరణవార్త పత్రికల కెక్కింది. దానికి అతడు అసోసియేటెడ్ ప్రెస్ సంస్థకు కేబుల్ ద్వారా "నా మరణవార్త కేవలం అతిశయోక్తి" అని ఖండన పంపించాడట.

*   *   *

ఒకసారి ఏదో ఉపన్యాసానికి వెళ్ళినప్పుడు ఒకాయన మార్క్‌ట్వేన్‌ను సభకు పరిచయం చేస్తూ "ఈయన హాస్య రచయిత. ఈయన హాస్యం నవ్వు కూడా పుట్టిస్తుంది" అని చెప్పినట్టు తనే చెప్పుకున్నాడు.

నిజానికి మార్క్‌ట్వేన్ హాస్యం నవ్వు కూడా పుట్టిస్తుంది. ఇలా ఎందుకు అనవలసి వచ్చిందంటే, ఉత్తమ శ్రేణికి చెందిన హాస్యం నవ్వునే కాదు; కరుణను కూడా రసీభూతం చేస్తుంది. ఈ గుణం మార్క్‌ట్వేన్ రచనలలో పుష్కలంగా కనిపిస్తుంది. టామ్ సాయర్, ప్రిన్స్ అండ్ ది పాపర్, కనెక్టికట్ యాంకీ, మిస్టీరియస్ స్ట్రేంజర్ లాంటి పెక్కు నవలలు అతడు వ్రాశాడు. అన్నిటిలోకి అతని కీర్తిని చిరస్థాయిగా చేసే నవల "హకల్ బెరీ ఫిన్". దానిలో అతని మానవప్రేమ, ముఖ్యంగా పీడిత మానవుల పట్ల కరుణ వెల్లివిరుస్తుంది. ఇంగ్లీషు భాషలోని అతి సుందర రచనలలో అదొకటి.

***



(2)

హరికథ

ఎంతో ముచ్చటపడి కుట్టించుకున్న బ్లాక్ డ్రెస్ వేసుకుని, ఎంబాసిడర్ బ్లాక్ బూటూ, అదేరంగు సాక్సూ ధరించి, బ్లాక్ స్పెక్ట్స్ పెట్టుకొని అలా బజారుకు బయల్దేరాడు ఓ వ్యక్తి. అనుకోకుండా అతని వాచీ స్ట్రాప్ కూడా నల్లటిదే.

అతగాడి మేనమామ "11 గంటల బస్సులో దిగుతాను" అని వ్రాయడం వల్ల ఆ టైమ్‌లో అతడు స్టాండింగ్‌కు యెండలో బయలుదేర వలసి వచ్చింది.

స్టాండింగ్ ఆవరణలో ప్రవేశించి బస్సు యింకా రాలేదని తెలుసుకొని క్యాంటీన్ ప్రక్కగా నిల్చున్నాడు. అందంగా కదులుతూన్న ఆడవాళ్ళు కొందరు తన వంకే చూస్తున్నారనే భావం కల్గగానే 'గేలార్డ్' తీసి ముట్టించాడు.

"బావా!" వెనకాల ఎవరో వీణ మీటారు. వెనక్కి తిరగాలనిపించింది. వెంటనే సభ్యత రెండో వైపునుండి త్రోసి కదలనివ్వలేదు.

'బావా!' ఈసారి మరీ దగ్గరగా వినిపించింది. ఆ వెంటనే ఓ లేత చివురాకు భుజంమీద తట్టింది. గిరుక్కున వెనక్కి తిరిగాడు.

"క్షమించండి!" అంటూ చూపుడు వేలును మునిపళ్ళతో కొరుక్కున్నది ఆ పల్లవపాణి. బెదరిన లేడిసల్లా చూపులు పరిగెడుతున్నాయ్.

"కుత్తుక బంటి తామరలకున్ దల ముస్కలు గండు మీలకున్" అన్న చేమకూర వాక్యానికి సరిపోయేలా వుంది ఆ ముఖం. ఆ నతముఖీ ముఖపద్మంలో బ్యూటీ స్పాట్ మరింత నలుపెక్కింది.

"మా బావేమో అనుకున్నాను. ఆయనా ఇలాంటి డ్రస్సే వేసుకున్నారు. ఎక్స్యూజ్ మి!" అన్నది నెమ్మదిగా.

తనలాంటి బ్లాక్ డ్రెస్ అభిమాని ఉన్నాడనటంతో ఆ అజ్ఞాతవ్యక్తిమీద అభిమానం కలిగింది. అంతలోనే ఇంత అందమైన అమ్మాయికి బావ అయ్యాడే అని అంతో యింతో అసూయ కూడా అంకురించినట్లున్నది.

వెంటనే అతని కళ్ళు నలువైపులా నల్ల డ్రస్సుకోసం పరుగు తీసినై. వెనకనుండి వచ్చింది ఆ

మొదటి బహుమతి రు. 50

పి. రఘురామ చక్రవర్తి
భాషా ప్రవీణ (మూడవ సం॥)
ఎస్. బి. ఎస్. కాలేజి, పొన్నూరు
గుంటూరు జిల్లా

నల్లగుడ్డల శాస్త్రీ. రావడంతోనే "ఈయనే మా బావ" అని పరిచయం చేసింది ఆమె. ఆ శాస్త్రీ ఇతడి వంక చిత్రంగా చూసి తలపంకించి, ఏమిటున్నట్లు ఆమెవంక చూసింది.

"అటు తిరిగిఉంటే నువ్వనుకుని పిల్చాను వీరిని" అంతేనన్నట్లు సంజాయిషీ ఇచ్చుకున్నది.

బావ ఈ వ్యక్తివంక తీవ్రంగా చూశాడు. "ఏమిటా వెధవ చూపు?" అందామనుకున్నాడుగాని, ఆ అమ్మాయి నొచ్చుకుంటుందేమోనని ఆగిపోయి వెనక్కి తిరిగి నాలు గడుగులు వేశాడు.

"ఏయ్, మిస్టర్!" ఆ బావ తాలూకు గొంతు ఇతగాణ్ణి వెనక్కి పిల్చింది ఎక్కడో విన్నట్లున్న గొంతుని గుర్తు తెచ్చుకుందామని ప్రయత్నించి దగ్గరగా వచ్చేడు.

ఆ బావగారు నవ్వుతూ, "ఏరా, హరీ! ఇంకా నన్ను గుర్తుపట్టలేదుట్రా?" అని గట్టిగా కావలించుకున్నాడు.

అప్పుడు గుర్తు వచ్చేడులా ఉంది మూర్తి.

"రేయ్! మూర్తీ! నువ్వుట్రా?" అని ఆనందాతిరేకంతో మూర్ఛపోయినంతగా ఆశ్చర్యపోవడం మినహా మరేం చెయ్యలేకపోయాడు హరి.

"వీడు బి. ఎ. లో నాక్లాస్ అండ్ రూమ్‌మేట్. పేరు శ్రీహరి – ఈ అమ్మాయి నా మరదలు, ప్రమీలా నామ విభ్రాజిత" అని పరస్పరం పరిచయవాక్యాలు పలికాడు మూర్తి.

కాస్సేపట్లోనే వాళ్ళలో, వాళ్ళ మాటల్లో కలిసిపోయేడు హరి.

"మీరు మాట్లాడుతూ ఉండండి, ఇప్పుడే వస్తాను" అంటూ ఉన్నట్లుండి చటుక్కున రంగంలో నుండి మూర్తి నిష్క్రమించేడు.

కాస్సేపు ఇద్దరూ మౌనంగా ఉండిపోయేరు.

"మీరేం చేస్తున్నారండీ?" ఆమే ప్రశ్నించింది.

"పెద్దలు సంపాదించి పెట్టిపోయిన దాన్ని సద్వినియోగం చేస్తున్నాను – మరి మీరేం చేస్తున్నారు?"

"విజయవాడ స్టాండింగ్‌లో మీతో మాట్లాడుతున్నా..." అని కిలకిలానవ్వి, "మా ఊళ్ళోనే అంటే గుంటూరులో "ఉమెన్స్ కాలేజి"లో పి.యు.సి. చదువుతున్నాను" అన్నది.

"అయితే మీవివాహమెప్పుడు?" ఇందాకటినుండి కుమ్మరి పురుగులా మనస్సుని తొలిచేస్తున్న సందేహాన్ని బయటపెట్టేశాడు.

"అంతా నిర్ణయించినట్లే, "ఎప్పుడూ" అని అడుగుతున్నారే? మంచి చమత్కారులే మీరు!" అన్నది ప్రమీల అదోరకంగా పెదవి విరిచి.

"నిర్ణయించే దేమిటండీ, మూర్తి లేడూ?" అన్నాడు కనిపించే ఆశాకిరణాన్ని పట్టుకు వ్రేలాడుతూ. ఆ కిరణమే మెర్క్యురీ బల్బులా వెలిగింది.

"మా బావకి పెళ్ళయిపోయి ఏడాది దాటింది. పెళ్ళిమీద పెళ్ళికి, మీరు నిర్ణయించినా, ఆయన తలూపినా చట్టం అంగీకరించదండీ హరిగారూ!" అన్నది ఆ అబలామణి.

ఎగిరి గంతువేద్దామనుకున్నాడు హరి. వెంటనే అతగాడి బి. ఎ. అనే రెండు అక్షరాలూ నెత్తిన మొట్టి ఆపినై.

ఇంతలో మూర్తి ఒక ప్లాస్టిక్ బుట్టలో డజను యాపిల్ పళ్ళు పెట్టుకొని వచ్చేడు. అతణ్ణి చూడగానే చొక్కాపట్టుకుని రెండూపులూపేడు శ్రీహరి పళ్ళు కొరుకుతూ.

"యూ ఫూల్, రాస్కెల్ ..." అని మొదలుపెట్టి తనకు తెలిసినంత వరకు ఇంగ్లీషులో ఉన్న తిట్లన్నీ తిట్టేశాడు హరి.

ఆ సమయంలో మూర్తిముఖంలో మారిన రంగులు చూపడం "రవికాంత్"కు గూడా సాధ్యంకాదేమోననిపించింది.



ప్రమీల గూడా బిత్తర పోయింది హరి వాలకానికి.

అతడి షర్టు వదిలేసి, "లేకపోతే పెళ్ళి చేసుకుంటూ "ఇన్విటేషన్" గూడా పంపనన్నమాట – జాగ్రత్త, హరీ అంతే ఏమనుకున్నావో. హు!" అన్నాడు కాలర్ పైకెత్తి.

మూర్తి తేరుకుని, "ఆ మాటలు చెప్పి, చేతికిద్దామనే ఇవి పట్టుకొచ్చాన్రా!" అంటూ పళ్ళ బుట్ట చేతికిచ్చాడు.

ఇంతలో గుంటూరు బస్సు వచ్చింది.

"ఒరేయ్, హరీ! వీలుచూసుకుని గుంటూరు రారా, నువ్వు జీవితంలో మరచిపోలేని మాంచి ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటున్నాను" - అని ప్రమీల వంక చూసేడు. ప్రమీల, హరి పరస్పర విలోకన క్రియా తత్పరులై ఉండటం చూసి నవ్వుకుంటూ బుకింగ్ వైపు నడిచాడు మూర్తి.

* * *

మర్నాడు ప్రమీల కోసం గుంటూరు వెళ్ళాడు హరి. ఇద్దరూ కలిసి పార్కుకు వెళ్ళి ఒక మూలగా పచ్చికమీద కూర్చున్నారు.

"ఎప్పుడూ నన్ను విడిచి వుండవు కదూ?" అన్నాడు హరి, జంటగా సమీపంలో తిరుగుతున్న గోరువంకలను చూస్తూ, ఆమె వీపుకు తన వీపు ఆన్చి.

"ఎప్పటికీ నేను మీదాన్ని!" అన్నది ప్రమీల చేతిలో వున్న క్రోటన్స్ ఆకుని రెండుగా చీలుస్తూ.

తనమీద పూర్తిగా హరి ఆధారపడి ఉన్నాడని తెలిసినా, ఎందుకో ఒక్కసారి ప్రక్కకు జరిగింది ఓలిపిగా ప్రమీల.

"ప్రమీలా!" అని అరిచాడు వెనక్కి వ్రాలుతున్న హరి, హఠాత్తుగా ఆమె విడిచి పోతున్నట్లు ఫీలవుతూ.

* * *

స్పృహ లో లేకుండా నే "ప్రమీలా!" అని భార్యని కలవరిస్తూ ప్రక్కమీదనుండి లేస్తున్న శ్రీహరిని అదిమి పట్టారు, మందివ్వటానికి వచ్చిన నర్సూ, కాంపౌండరూ.

ప్రేమించి పెళ్ళాడిన భార్య నెల రోజుల క్రితం మరణించింది. ఆ దిగులుతో మంచం పట్టిన కొడుకు కళవరింత కొంచెం దూరంలో కూర్చుని దుఃఖిస్తున్న కన్నవాళ్ళ గుండెల్ని నిలువునా చీల్చేసింది.

ఇంతలో డాక్టరొచ్చి చెయ్యి పట్టుకుని శ్రీహరి నాడి పరీకిస్తూ, మొహం వంక చూశాడు. శ్రీహరి ప్రశాంతంగా ఉన్నాడు. ఆయన నిశ్శబ్దంగా చెయ్యి వదిలేసి గొంతు వరకూ కప్పివున్న దుప్పటిని తల వరకూ కప్పి గబగబా వెళ్ళిపోతూ "అయిపోయింది" అని గొణుక్కున్నాడు.

***

వివాహం కుదిరింది

"అయితే మీకూ పెళ్ళి కావలసిన అమ్మాయి ఉందన్నమాట్!" ఎదుటి పెద్దమనిషి ప్రశ్నకి అవునన్నట్లుగా తలాడించాడాయన.

మనిషి చూడబోతే చాలా హుందాగావున్నాడు. గ్లాస్కో పంచ, లాల్చి, రిమ్‌లెస్ కళ్ళద్దాలు.

ఎంత సేపటినుండో చూస్తున్నా. ఎదుటి పెద్దమనిషి ఊరికే తనస్వంత డబ్బా వాయించేసుకొంటున్నాడు. తనకి పెద్దకారు, అందమైన రామ్మోహన్ లాటి అబ్బాయీ (ఊరికే ఉండడంకాదు. ఏదో పెద్ద ఉద్యోగం చేస్తున్నట్టుకూడా) యింకా ఎన్నో ఉన్నాయిట. లాయరుగా ఆయన సంపాదించిన డబ్బు దేశంలో మరే లాయరూ జన్మలో సంపాదించలేడట.

ఈ రెండో పెద్దమనిషి బుట్టలో పడ్డట్టున్నాడు. మెల్లగా సంభాషణలోకి జొరబడ్డాడు. వాళ్ళ సంభాషణబట్టి ఈయనకొక గ్రాడ్యుయేట్ అమ్మాయి ఉన్నట్లూ, ఆమెకు వివాహం కావలసి ఉన్నట్లూ తేలింది.

నాకు కుతూహలం కలిగింది. ఎందుకంటే మన దేశంలో పెళ్ళిళ్ళు కుదరడం అనేది చాలా విచిత్రంగా జరుగుతుంది. విశాఖపట్నంలో అబ్బాయీ, ఢిల్లీలో అమ్మాయీ ఎలా జోడు కుదుర్తారో వింతగా ఉంటుంది.

"అయితే మీ మేడ చాలా పెద్దదన్నమాట" ఎదుటాయన ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.

"పెద్దదా ... మెల్లగా అంటూ

రేమిటా మాట? నా చెమటోడ్చి సంపాదించిన డబ్బుతో కట్టా నా మేడని. రెండు లక్షలు దరిదాపు ఖర్చయింది మూడంతస్తులకీ. అద్దెకివ్వరాదా అని ఎంతోమంది ఏడుగుతున్నారనుకోండి. వెధవ అద్దె. మనకి సుఖం ఉండదు నాన్నా అని మావాడే ఉంచేయమన్నాడు. ఐనా ... శంకర్రావుగారి మేడంటే ... మీకే తెలుస్తుందిగా మా వూరు వచ్చినప్పుడు."

"ఏ ఊరన్నారూ?" మొదటాయన ప్రశ్నకి "ఏమీ అనలేదండీ" అని పాత జోక్ వేయకుండా ఊరిపేరు చెప్పాడాయన.

"అబ్బా" అన్నాడు ఎదుటాయన అదేదో ప్రపంచ వింత అయినట్లు.

"అన్నట్లు మీ అమ్మాయి తెల్లగా ఉంటుందా? మా వాడికి తెల్లగా ఉంటేకాని నచ్చరులెండి. ఇప్పటికే ఎందరో వస్తున్నారు. ఒకాయన లక్షా

రెండవ బహుమతి రు. 25

పి. వెంకటేశ్వరరావు

ఎమ్. ఎస్ సి. (ఫైనల్)

కెమిస్ట్రీ (ఇనార్గానిక్)

ఆంధ్ర విశ్వవిద్యాలయ కళాశాల

వాల్తేరు.